ప్రజాశక్తి

మంగళవారం 2 జనవరి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

బియ్యం ధరలు భగభగ

రూ.62కి చేరిన సన్నబియ్యం - మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడుజిల్లాలో బియ్యం ధరలు భారీగా పెరిగాయి. సోనా మసూరి బియ్యం కిలో రూ.60 దాటింది. 25 కిలోల బస్తా రూ.1500కుపైనే విక్రయిస్తున్నారు. రైసు మిల్లుల్లో రూ.1500 విక్రయిస్తుండగా కిరాణా, మాల్స్‌లో మాత్రం రూ.1600వరకు విక్రయిస్తున్నారు. బియ్యం ధరలపై అధికారులకు నియంత్రణ లేకుండా పోయింది. ధాన్యం ధరలు భారీగా పెరుగుతున్నట్లు వ్యాపారులు తెలిపారు. రైతుల వద్ద కనీస మద్ధతు ధరకు కొనడంలేదు. ఇటీవల సంభవించిన తుపానుకు దెబ్బతిన్న ధాన్యం 75 కిలోల బస్తా రూ.1100కు కొనుగోలు చేస్తున్నారు. తుపాను తాకిడికి గురికాకుండా నాణ్యంగా ఉన్న ధాన్యాన్ని మాత్రం రూ. 75 కిలోలు రూ.1500 నుంచి రూ.1600కి కొనుగోలు చేస్తున్నారు. గత ఖరీఫ్‌లో ఉత్పత్తి అయిన ధాన్యం (పాత ఒడ్లు) క్వింటాళ్ రూ.2600కి పలుకుతున్నాయి. దీంతో వ్యాపారులు బియ్యం ధరలను భారీగా పెంచుతున్నారు.

గతేడాది కాలంలో బియ్యం ధర కిలో రూ.40 నుంచి క్రమంగా పెరుగుతూ రూ.60 దాటింది. కొన్ని మాల్స్‌లలో బిపిటీ, సోనామసూరి బియ్యం కిలోరూ.65 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. పల్నాడు జిల్లాలో నాణ్యమైన మసూరి ధాన్యం ఉత్పత్తి



అయినా రైతుల వద్ద నుంచి కనీస మద్ధతు ధర కన్నాతక్కువకు కొనుగోలు చేస్తున్నారు.కానీ మార్కెట్‌లో మాత్రం క్వింటా ధాన్యం రూ.2600 పైనే విక్రయిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ రకం ధాన్యం క్వింటాలు రూ.2183 కనీస మద్ధతు ధరగా నిర్ణయించగా గ్రేడ్‌ఏ రకం రూ.2203గా నిర్ణయించారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగానే రైతులనుంచి మిల్లర్ల నుంచి కనీస మద్ధతు ధర కన్నా ఎక్కువ ధరకే కొనడం వల్ల ఆర్‌బికేలకు రైతులు ఎక్కువగా రావడం లేదని అధికారులు చెబుతున్నారు. మరో వైపులో పూర్తిగా నీటిలో మునిగిన ప్రాంతాల్లో మిగతా ప్రాంతాల్లో ధాన్యం నాణ్యత బాగుందని, దిగుబడి కూడా ఆశాజనకంగా ఉండటం వల్ల రైతుల నుంచి మిల్లర్లు 76కిలోల బస్తా రూ. 1600కి కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. బిపిటీ, సోనా మసూరి సాగు చేసినరైతులు మరోరెండు నెలలకు ధర మరింతపెరుగుతుందని భావించి పొలాల్లోనే కుప్పలు వేస్తున్నారు.

స్వల్పంగా తగ్గిన కందిపప్పు ధర

గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో కంది పప్పు ధర గత వారం వరకు కిలో రూ.200 వరకు పలికింది. తాజాగా వారం నుంచి ఈ ధరకొంత వరకు తగ్గింది. మార్కెట్‌లో ఖరీఫ్‌లోసాగు చేసిన కందులు రావడం ప్రారంభం కావడంతో ధరలు తగ్గాయని చెబుతున్నారు. ప్రస్తుతం తాండూరు కందిపప్పు రూ.165 పలుకుతోంది. మహరాష్ట్ర లోని నాంథెడ్‌పప్పుమాత్రం కిలో రూ.180 వరకుపలుకుతోంది. రాష్ట్రంలో కంది పంట ఆశాజనకంగా ఉన్నా ఇతర దేశాలనుంచి కందుల దిగుబతి చేసుకుంటున్నారని రైతులు చెబుతున్నారు. ఇతర దేశాల్లో కందిపప్పు నాణ్యతపై అనేక సందేహాలు ఉన్నా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తోందని వ్యాపార వర్గాలు తెలిపాయి.

అక్కసుతోనే కార్యాలయం ధ్వంసం : మంత్రి రజిని

3లో



8 లో

గుంటూరులో పోస్టు కార్డులు పంపిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

హామీలనే అమలు చేయాలంటున్నాం

సమ్మె విచ్ఛిన్నం కోసం ప్రభుత్వం చేస్తున్న కుట్రల్ని ఐక్యంగా తిప్పికొట్టాలి - సమస్యలు పరిష్కరించాలని సిఎంకు ఉత్తరాలు

ఇకపై పెన్షన్ రూ.3 వేలు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

వైఎస్ఆర్ పెన్షన్ కానుకను రూ.3 వేలకు పెంపు, నూతన పెన్షన్ల పంపిణీ జిల్లా కార్యక్రమాన్ని పట్టణంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే కిలారు వెంకటరోశ్వయ్య మాట్లాడుతూ జిల్లాలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లతో కలిపి 2,65,196 మంది కుటుంబాలకు ప్రతినెలా రూ.78.31 కోట్లు పంపిణీ కానున్నట్లుతె ఎప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జనవరిలో, జూలైలో మంజూరు చేస్తుంగా తాజాగా జిల్లాలో 3773 పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. వివక్షత లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. పొన్నూరు



పెన్షన్ నగదును అందిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట రోశయ్య

2లో



గుంటూరులో మాట్లాడుతున్న ఏవీ నాగేశ్వరరావు

3న కలెక్టరేట్ల వద్ద బైటాయింపు

- అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే 4న భవిష్యత్ కార్యాచరణ
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు - 21 రోజులుకు అంగన్వాడీల సమ్మె



నరసరావుపేటలో మోకాళ్లపై చప్పట్లతో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేసేందుకు రెండో దశ పోరాట కార్యాచరణ ప్రకటించాల్సి ఉంటుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈనెల 3న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద పెద్ద ఎత్తున భైటాయించి నిరసన తెలపాలని

2లో

ఒంటికాలిపై పారిశుధ్య కార్మికుల నిరసన

7వ రోజుకు మున్సిపల్ సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో కార్మికులు ఒంటికాలిపై నిల్చొని, దండం పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా ఆందోళనలు చేస్టున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి కనిపించట్లేదని విమర్శించారు. సమ్మెకు గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం పశ్చిమ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.కోటేశ్వరరావు, షేక్ ఖాసింవలి, గుంటూరు

2లో





నరసరావుపేటలో ధ్రువపత్రం ఇస్తున్న కలెక్టర్ శివశంకర్

ఇకపై పెన్షన్ రూ.3 వేలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో సుమారు 80 వేల కుటుంబాలుంటే వీటిలో 35 వేల కుటుంబాలకు పెన్షన్ అందిస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యానికి ప్రాధాన్యమిచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. డ్వామా పీడీ వెంకట శివరామిరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, పశు సంవర్ధక శాఖ జెడీఏ జెపీ వెంకటేశ్వర్లు, పొన్నూరు కమీషనరు నయిమ్ అహ్మద్, తహశీల్దారు శ్రీకాంత్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, జడ్పీటీసీ రమేష్, ఎంపీపీ పద్మలీలా, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు సైపుల్లా, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు రంగారావు, ఎఎంసీ చైర్మన్ ఎవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో 282568 మందికి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. వృద్ధులు 150118 మంది, చేనేత కార్మికులు – 2255 మంది, వికలాంగులు 35635 మంది, వితంతువులు – 67677 మంది, కల్లు గీత కార్మికులు – 334 మంది, అభయ హస్తం – 3757 మంది, ట్రాన్స్ జెండర్ – 55 మంది, మత్స్య కారులు – 714 మంది, ఒంటరి మహిళలు – 12054 మంది, చర్మకారులు – 4661 మంది, డప్పు కళాకారులు – 3136 మంది, కళాకారుల పెన్షన్లు – 123 మంది, సైనిక్ వెల్ఫేర్ –10 మంది, డయాలసిస్ పేషెంట్లు – 300 మంది, దీర్ఘకాలిక రోగులు – 1681 మంది తదితర వర్గాల ఉన్నారని వివరించారు.

ఎంఎంఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజాశక్తి – ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని టైం స్కేల్ ఎన్ఎంఆర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి నాగేశ్వరరావు ఏర్పాటుచేసిన ప్రత్యేక కేకును వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ కట్ చేసి ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు విశ్వవిద్యాల అభివద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని, వారి సంక్షేమానికి వర్సిటీ ముందు ఉంటుందని పేర్కొన్నారు. అందరూ స్నేహపూర్వకంగా, సోదర భావంతో మెలగాలని నూతన కాంతులతో ఈ ఏడాది అందరికీ శుభాలు అందించాలని సూచించారు. కార్యదర్శి జి. అంజమ్మ, పి.ప్రసాద్, డి.శ్రీనివాసరావు, శివయ్య, వెంకటేశ్వరరావు, రాంబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి–పెదకాకాని రూరల్

నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం ఎంసీకేఎస్ ఫుడ్ ఫర్ ది హంగ్రీ ఆంధ్రప్రదేశ్ టీమ్ ఆధ్వర్యములో గురుమాత ఆచార్య కమలా రాజు నేత్రుత్వములో వెనిగండ్ల బుడగ జంగాల కాలనీలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, అన్నదానం చేశారు. కార్యక్రమంలో అభిమిత్రు, కణవ్, శంభునాథ్, శివమ్మ, నరేష్, సుజాత, మున్నా, ఓంకార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



3న కలెక్టరేట్ల వద్ద బైటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే 4వ తేదీన అంగన్‌వాడీ సంఘాలు తమ భవిష్యత్ కార్యాచణ ప్రకటిస్తాయన్నారు.అన్ని సంఘాలు, పార్టీల మద్దతు కోరతామన్నారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మె 21వ రోజు గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరాన్ని సందర్శించిన నాగేశ్వరరావు మాట్లాడుతూ సమ్మెకు లబ్ధిదారుల నుండి మంచి మద్దతు లభించటం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగొడుతుంటే లబ్ధిదారులు అడ్డుకున్నారన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. సమ్మెలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ, ఇతర కార్మిక ఉద్యమ గీతాలకు అంగన్‌వాడీలు నృత్యం చేశారు. కార్యక్రమానికి యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా, నగర అధ్యక్షురాలు కె.చిన్న వెంకాయమ్మ, సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు సమగ్ర శిక్ష ఉద్యోగులు మద్దతు తెలిపారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సమ్మె శిబిరం కొనసాగుతోంది. మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వం నిద్ర లేవాలని చప్పట్లు కొట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలు చేశారు. సమ్మె శిబిరంలో కబడ్డీ ఆడి వినూత్న నిరసన తెలిపారు. సమ్మె ప్రారంభించిన 21 రోజులైనా చెక్కుచెదరని పట్టుదలతో అంగన్వాడీలు ఉద్యమిస్తున్నారని, నూతన సంవత్సరం అయినా, కుటుంబ సభ్యులతో ఇంటి వద్ద గడపాల్సిన సందర్భమైనా వాటికి దూరంగా సమ్మెలో పాల్గొనడంపై నాయకులు అభినందనలు తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి మట్లాడుతూ మహిళలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే సిఎం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మహిళా పక్షపాతమంటే ఇదేనా? అని అన్నారు. ఇప్పుడు గనక ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి అంగన్వాడీలు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎఐటియుసి రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డా ఫ్లారిన్స్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెబుతున్న టిడిపి నేతలు అంగన్వాడీలకు ఏమి చేయగలరో స్పష్టంగా తెలియజేయాలన్నారు. అంగన్వాడీల వేతనాలు ఎందుకు పెంచాలని అంగన్వాడీల సమస్యలపై ఏమాత్రం అవగాహన లేని మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడడం తగదని విమర్శించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డాదేవి, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు నాయకులు లుదియా, ఖాసీంబి, కవిత, కృష్ణవేణి, హసీనా, సాయి, ఎఐటియుసి నాయకులు శోభారాణి, కళావతి, సౌభాగ్యం, జ్యోతి, హసీనా పాల్గొన్నారు.


గుంటూరు


నరసరావుపేట

ఒంటికాలిపై పారిశుధ్య కార్మికుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అపార్ట్‌మెంట్స్ వాచ్‌మెన్స్ అండ్ మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఆది నికల్సన్ మద్దతిచ్చారు. పట్టణాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు, పి.పూర్ణచంద్రరావు, జి.సురేష్, కాటమరాజు, జి.శ్రీనివాసరావు, కె.మరియదాసు, బాలప్రసాద్, జి.శ్రీనివాసరావు, రామకృష్ణ, నరేంద్ర, కె.శివయ్య, కె.భాగ్యరాజు, పోలేశ్వరమ్మ, సుజాత, సారమ్మ పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సమ్మె శిబిరం కొనసాగింది. కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్ అధ్యక్షత వహించారు. వీరికి మద్దతుగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడారు. కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా స్పందించని నేపథ్యంలో కార్మికులు సమ్మెకు దిగారని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారమే కనీస వేతనం, గ్రాట్యుటీ ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వంలో స్పందన లేవి దారుణమన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రభుత్వం కింద పని పనిచేస్తున్నారా లేదా ఆప్కాస్ కింద పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్నో విధాలుగా అడ్డంకులకు, బెదిరింపులుకు గురిచేసినా సమ్మెను కొనసాగిస్తున్న కార్మికులను అభినందించారు. మున్సిపల్ కార్మికులకు కోరుతున్న సమాన పనికి సమాన వేతనం, పర్మినెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, హెల్త్ మరియు రిస్క్ అలవెన్స్ లాంటి డిమాండ్లను అంగీకరించి రాతపూర్వకంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. యూని యన్ పట్టణ అధ్యక్షుడు టి.మల్లయ్య, కార్యదర్శి డి.యోహాను, నవీన్, విజయ్ కుమార్, పి.ఏసు, కె.ప్రసాద్, సాల్మన్ పాల్గొన్నారు.


నరసరావుపేట



ఘనంగా నూతన సంవత్సవర వేడుకలు

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్

ఎన్నారై మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆరంభం నుండి నేటి వరకు సంస్థ ఉన్నతి కోసం పనిచేస్తున్న 41మంది టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులను సన్మానించి, బహుమతులు అందజేశారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్‌రావు, డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి–తాడేపల్లి

తాడేపల్లి నవోదయ కాలనీలోని వైసిపి కార్యాలయంలో తాడేపల్లి పట్టణం, రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇ.డేవిడ్‌రాజు, పట్టణ, రూరల్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నాయకులు ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.దుర్గారావు, ఎం.ప్రకాష్, బి.అనిల్, రసూల్, ఎస్.పార్వతి, మహేష్‌రెడ్డి, రమేష్, బి.కిషోర్, పెదగాలయ్య, లక్ష్మీరోజా, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



టిడిపి కార్యాలయంలో

తాడేపల్లి టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు కేక్ కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కార్యదర్శి దారా దాసు, జి.వేణుగోపాలరెడ్డి, ఇ.పెంచలయ్య, ఎస్.కిరణ్, చాంద్‌బాష, సిహెచ్.సుబ్బారావు, అన్నె కుసుమ పాల్గొన్నారు.





జననీ సీడ్స్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి–గుంటూరు

నూతన సంవత్సరం సందర్భంగా ప్రజాశక్తి సిబ్బంది సోమవారం నగరంలోని పలువురు పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలకు నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, జననీ సీడ్స్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ మల్లిఖార్జునరావు, కళ్లం విద్యా సంస్థల ఛైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తదితరుల్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న వేద సీడ్స్ ఎమ్‌డి చంద్రశేఖర్

అక్కసుతోనే కార్యాలయం ధ్వంసం

- బీసీ మహిళ రాజకీయాలు చేయకూడదా?
- పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే బెస్ట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపుతానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరులోని కొరిటెపాడు రోడ్డు చంద్రమౌళినగర్ ప్రధాన రహదారిపై వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయాన్ని సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు పేరుతో టిడిపి వారు తమ పార్టీ నూతన కార్యాలయంపై దాడికి పాల్ప డ్డారని ధ్వజమెత్తారు. ఈ కుట్ర వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని, చట్టప్రకారం ముందుకు వెళతామని స్పష్టం చేశారు. బిసి మహిళ రాజకీయాలు చేయడం టిడిపి పెత్తం దారులకు ఇష్టం లేదని, అందుకే మహిళనైన తనను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగ బడుతున్నారని మండిపడ్డారు. తొలుత ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు షేక్ ముస్తఫా, మద్దాలి గిరి, మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్లు డైమండ్ బాబు, సాజీల, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, గుంటూరు పశ్చిమ నియోజక వర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజ నేయులు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, పానుగంటి చైతన్య, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముంతాజ్ తదితరులు పార్టీ కార్యా లయాన్ని ప్రారంభించారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి,జనసేన అరాచకాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్



టీడీపీ, జనసేన పార్టీలు కలయిక ప్రజా ప్రయోజనాల కోసం కాదని రాష్ట్రంలో అరాచకాలు సృష్టించేందుక అని మంత్రి అంబటి రాం బాబు ఘాటు విమర్శలు చేశారు. సోమవారం ఆయన మాట్లా డుతూ మంత్రి రజని కార్యాలయం పై దాడిని ఖండించారు.

పథకం ప్రకారమే దాడి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



వైసిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడుదల రజిని, తదితరులు

పథకం ప్రకారమే టిడిపి కార్యకర్తల చేత వైసిపి కార్యాలయంపై దాడి చేయించారని గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆరోపించారు. గుంటూరులోని వైసిపి పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పించడానికి వచ్చినప్పుడు ఈ ఘటన జరిగిందని మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అర్ధరాత్రి ఎవరైనా ఎన్టీఆర్‌కు నివాళి అర్పిస్తారా అని చెప్పారు. తప్పతాగి వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి ఎవరైనా దండలు వేస్తారా అని ప్రశ్నించారు. ప్రణాళికప్రకారం దాడులకు పాల్పడితే దాన్ని సమర్థిస్తారా అని దుయ్యబట్టారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని మంగళవారం జిల్లాఎస్పిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

ధర్మ పోరాటం చేస్తాం

ఈ ఘటనపై ధర్మ పోరాటం చేస్తామని వైసిపి పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజ నేయులు అన్నారు. సొంత సామాజికవర్గం వారు ఉన్న చోట తమ పార్టీ కార్యాలయాలు ఉండకూడదా అని ప్రశ్నించారు. డిప్యూటి మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ మంత్రి విడుదల రజనికి దక్కుతున్న ప్రజాదరణ చేసి ఓర్చుకోలేక టిడిపిగుండాలు దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

పద్మశాలి ఉద్యోగ సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

పట్టణ పద్మశాలి ఉద్యోగ సంఘం రూపొందించిన క్యాలెండర్ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఉద్యోగ సంఘ నాయకులు ప్రకాశం రోడ్డులోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘీయుల నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీవీఎస్ రామకష్ణ, ట్రెజరర్ టి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె శ్రీనివాసరావు, అందె బాలచంద్రమౌళి, మాచర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై మెరుపు దాడి

- 15 మంది జూదరులు అరెస్టు
- రూ. 16,080 నగదు, కోళ్లు, వాహనాలు, ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి



కోడిపందాల స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. 15 మంది సోదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ద్విచక్ర వాహనాలు, నగదు, మొబైల్ను స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని తేలప్రోలు గ్రామ శివారులో కోడిపందాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంతో సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై తన బందంతో దాడిచేశారు. 15 మంది జూదరులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి నుంచి రెండు కోళ్ళు, ఏడు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్స్, రూ.16,080 నగదును స్వాధీనం చేసుకున్నారు. నింది తులపై కేసు నమోదు చేశారు. కోడిపందాలు, పేకాట వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. పేకాట, కోడిపందాల నిర్వహణ గురించి ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా డయల్ 100కు గాని, రూరల్ ఎస్సై 9440796170, సిఐ 9440796219 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని స్పష్టం చేశారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 48,615
మిర్చి ఎగుమతి	: 43,688
మిర్చి నిల్వ	: 30,917

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 21,000
నెం.5	10,000 - 18,200
273	9,000 - 16,000
341	10,000 - 22,000
నాన్ ఏసి	
తేజ	9,000 - 23,500
బడిగి	12,000 - 23,000
దేవనూరు డీలక్స్	12,000 - 23,000
తాలుకాయలు	5,000 - 13,500
ఏసి	
334	15,000 - 21,000
నెం.5	14,000 - 14,000
341	14,000 - 16,000
తేజ	16,000 - 23,500
బడిగి	12,000 - 20,000
దేవనూరు డీలక్స్	14,000 - 14,000
తాలుకాయలు	5,500 -12,000



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆదినారాయణరావు

జిజిహెచ్‌ను సందర్శించిన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి


ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆస్పత్రిని రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కుంభ ఆది నారాయణ రావు సోమవారం సందర్శించారు. పలు విభాగాలను పరి శీలించారు. ఆస్పత్రిలో సేవలు బాగున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ ఆసుపత్రి లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమం లో తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్థిక శాఖ పే అకౌంట్స్ అధికారి కె సురేష్, దాసరి జోసెఫ్, డాక్టర్ జానీ పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు 25 వీల్‌చైర్ల వితరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి 25 వేల విలువ గల వీల్ చైర్స్ ను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కు సోమవారం అందచేశారు. ఈ సందర్బంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జూడాల సేవలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. రోగులకు సేవలు అందించే విషయంలో రాజీ పడకుండా పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. రూ.25 వేల విలువ గల వీల్ చైర్స్ ఇవ్వడం అభినంద నీయమని ఆయన అన్నారు. కార్యక్రమం లో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి డాక్టర్ అఖిల్, డాక్టర్ జి.హరినాథ్ పాల్గొన్నారు.





కేలండర్ ను ఆవిష్కరిస్తున్న వి.కృష్ణయ్య, గుంటూరు విజయ్ కుమార్ తదితరులు

పలుచోట్ల ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజాశక్తి ప్రచురించిన నూతన సంవత్సర నరసరావుపేట కేలండర్ ను కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ ,అనుముల లక్ష్మీశ్వర రెడ్డి, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు,ఎస్. ఆంజనేయ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి.శివకుమారి,సిపిఎం రొంపిచర్ల మండల కార్యదర్శి కామినేని రామారావు తదితరులు ఆవిష్కరించారు. గాంధీ పార్క్ వద్దగల ధర్నా చౌక్ అంగన్వాడీల సమ్మె శిబిరంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెపి.మెటిల్డా దేవి, గుంటూరు మల్లేశ్వరి, సిఐటియు మండల అధ్యక్షులు మసూద్ లు ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డులో వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నలపాటి రామచంద్ర ప్రసాద్ ,తదితరులు ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్మిక ,కర్షక, పీడిత వర్గాల గొంతుకగా ప్రజాశక్తి ముఖ్యం ప్రజల పక్షాన పని చేస్తుందని కొనియాడారు.ఆయా కార్యక్రమాలలో ప్రజాశక్తి పల్నాడు జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

కేలండర్ ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సంవత్సర తెలుగు/ ఆంగ్ల కేలండర్ ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సోమవారం ప్రారంభించారు. కేలండర్ చరిత్రతో 12 నెలల తెలుగు/ఆంగ్ల కేలండర్ ను ఉపయోగించి రూపొందించిన క్యాలెండర్ వివరాలతో ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. తెలుగు పదాలైన కేలండర్ లో చైత్రమాసం మొదలుకొని ఫాల్గుణం వరకు అన్ని నెలలను కలుపుకొని, ఆంగ్ల మాసాలను కలుపుతూ వివరాలతో రూపొందించిన ఈ కేలండర్ బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆంగ్ల, జూలియన్, హిందూ, హిజ్రీ/ఇస్లామిక్, బౌద్ధ , జపనీస్ ్, చైనీస్, హిబ్రూ కేలండర్లతో రూపొందించిన చిత్రాలను ఎగ్జి బిషన్ లో ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిషన్‌ను పలువురు ఆసక్తిగా తిలకించారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏకాపాత్రాభినయ పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం స్థానిక కేబీ రోడ్డులో ఉన్న జంపని భాస్కరరావు సినీ కల్యాణ మంటపంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకాపాత్రాభినయ పోటీలు జరిగాయి. ఈ పోటీలను తహశీల్దార్ జి.సుజాత ప్రారంభించారు. విజేతలకు నగదు బహు మతులు, ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు.

ముగ్గులు వేసి అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక సురేష్ మాల్ రోడ్డులో అంగన్వాడీలు ముగ్గులు వేసి సోమవారం నిరసన తెలిపారు. జనవరి ఒకటి నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి ఈ నూతన సంవత్సరంలో అయినా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పట్టించుకోవాలని, తమ డిమాండ్లు డిమాండ్ నెంవేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అంగన్వాడీ జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి హాజరై మాట్లాడుతూ ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎప్పుడూ చూడలేదని న్నారు. ఇన్ని రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరసన తెలిపిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు హనుమంతరెడ్డి ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సిఐటియు జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి, ఇంకా సెక్టార్ లీడర్స్ మున్ని, పి.ఉమాశంకరి, బీబీలు నాగజ్యోతి కృష్ణకుమారి, జి.పద్మ, పద్మావతి, శారద ,శ్రీదేవి, తిరుమలదేవి ఉన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక నిరసన దీక్ష సోమవారం నాటికి 21వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 21 రోజుల నుంచే నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న మహిళలను గూర్చి కనీసం ఆలోచించకుండా మొద్దు నిద్ర నటిస్తున్న ఈ జగన్మోహన్‌రెడ్డికి త్వరలోనే అంగన్వాడీలు, వర్కర్లు,సెక్టారు లీడర్లు ఆయాలు టీచర్లు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ అధ్యక్షురాలు జి.సావిత్ర మాటాడుతూ ఇస్తామన్న సౌకర్యాలు అదిగుతున్నట్లు తెలిపా రు. అవి కూడా అమలు పరచకపోవడం వల్ల పండుగలు,శుభ దినాలు అని లేకుండా ఆడవారు రోడ్డు పాలయ్యామన్నారు. కె.విపిఎస్. నాయకులు ఎం.విల్సన్, సాతులూరిబాబు, బి.కోటా నాయక్ పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు.



వినుకొండలో..



చిలకలూరిపేటలో..

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని, అంగన్వాడీల పోరాటాలు వర్ధిల్లాలంటూ పిడుగురాళ్లలోని శిబిరం దగ్గర ముగ్గువేసి నిరసన తెలిపారు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటాపాట నిర్వ హించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మ్యూజికల్ చైర్స్, రింగాట, కబడ్డీ, తాడు లాగుట వంటి ఆటలు ఆడారు. పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేశారు. కార్య క్రమంలో సిఐటియు నాయకులు టి.శ్రీని వాసరావు, ఆటా పాటలు ప్రదర్శించిన వారిలో షేక్ హజ్ర, షఫీయా, శివ రంజని, రమజాన్, నాగమణి, శివలక్ష్మి, వెంకట రమణ, సుజాత,శివ పార్వతి,ఊర్మిళ ఉన్నారు.





పిడుగురాళ్లలోని శిబిరం వద్ద ముగ్గువేసిన అంగన్వాడీలు, కుర్చీలాట ఆడుతున్న చిత్రం

ప్రజాశక్తి -మాచర్ల

రిలే నిరహారదీక్షలలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమ్మెలో భాగంగా బారసాల కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని ఉయ్యాలలో పెట్టి ఊపుతూ నిరసన తెలిపారు. ఎంతో మంది పేద పిల్లలకు అమ్మగా, ఉపాధ్యాయనిగా పని చేస్తున్న తమకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంచి హృదయంతో తమ సమస్యలు పరి ష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషా రాణి, ఇందిరా, కాకర్ల పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మీ, రుక్మిణి, జయలక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, కిరణ్మయి, సబిత, కృష్ణవేణి, శోభారాణి, లక్ష్మి, మాణిక్యం, వైదేహి, మరియమ్మ, సుజాత, కోటేశ్వరమ్మ, అనూష, దేవి పాల్గొన్నారు.



మాచర్లలో సిఎం జగన్ చిత్రపటాన్ని ఉయ్యాలలో ఉంచి ఊపుతూ అంగన్వాడీల నిరసన

అంగన్వాడీల మౌనదీక్ష

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించాలని తాడేపల్లిలో అంగన్‌వాడీలు మౌనదీక్ష చేపట్టారు. ప్రభుత్వం అంగన్వాడీలు చేస్తున్న అనేక రకాల ఆందోళనలు చూసైనా తమ సమ స్యలు పరిష్కరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూని యన్ వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.



తాడేపల్లిలో..

సమ్మె శిబిరంలోనే కొత్త ఏడాది వేడుకలు

కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-మాచర్ల

సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, కాంట్రాక్ట్ కార్మికులు నూతన సంవత్సర వేడుకలను సోమవారం సమ్మె శిబిరంలో జరుపుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారానికి 7వ రోజుకి చేరింది. ముఖ్యమంత్రి జగన్ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమ్మె శిబిరంలో మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమెర రమణ, అనసూయ, బత్తుల చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, దేవళ్ళ రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, దేవళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కరోనా నిబంధనలను పాటిస్తూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె కొనసాగించారు. నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోనీయకుండా ప్రభుత్వం కార్మికులను నిరాశపరిచిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెరిగిన నిత్యాసరస్తులు ధరలకు అనుగుణంగా వేతనాలు రూ. 26 వేలకు పెంచాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యూటీ అమలు చేయాలని,ఆప్కాస్ సమస్త ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమ్మె శిబిరంలో కె.సీతారామయ్య, అంగిడి రామారావు, బత్తుల అనిల్, ఏదుల లక్ష్మి,తమ్మిశెట్టి పద్మ,శ్యామ్ కోటి,భక్తుల పరమేశ్వర,దేవర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాచర్లలో సమ్మె శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులు


తెనాలి


ఫిరంగిపురం

పోరుబాటలో ఆటపాటలు..

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. స్థానిక వియస్ఆర్ కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు, సిపిఎం నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు సమ్మె చేపట్టి 21 రోజులైనందుకు గాను 21 సంఖ్యల రూపంలో కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎవిఎన్ కుమారి మాట్లాడుతూ 21 రోజులు పాటు రోడ్లెక్కి నిరసన తెలుపుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లుగా కూడా లేదని వాపోయారు. పండగల్లో కూడా స్త్రీలు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అంగన్వాడీలపై చేస్తున్న వ్యాఖ్యలు జగన్మోహన్ రెడ్డికి చేరుతున్నాయో లేదోఅని సందేహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు కె.బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, పి.పావని, ఎలిజిబెత్, రంగపుష్ప, విజయలక్ష్మి, అనురాధ, హసీనా బేగం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు వినీల, రుక్మిణి, పి.ఫాతిమా, భూలక్ష్మి, సుహాసిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

స్థానిక సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ఆటపాటలతో తమ నిరసన తెలిపారు. ఈ సంధ్బంగా సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని కూడా ఆందోళన మధ్య జరుపుకోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. కొత్త సంవత్సరంలో కూడా పస్తులుంచారని, జగన్మోహన్‌రెడ్డికి అంగన్వాడీల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. జనవరి మూడో తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు అంగన్వాడీలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్న మంజుల, అనురాధ ఆధ్వర్యంలో ఆటపాట నిర్వహించారు. సుమలత, మరియరాణి, లక్ష్మీ తిరుపతమ్మ, మౌనిక పాల్గొన్నారు.


చేబ్రోలు


పెదనందిపాడు

ప్రజాశక్తి-కొల్లిపర

స్థానిక కచేరి వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో అంగన్వాడీలు క్రికెట్, కోలాటం ఆడి తమ నిరసనను తెలిపారు. యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరమే స్పందించలని, తమకు కనీస వేతనం గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వి.ఇమాని, శివపార్వతి, పుష్పలత, శ్రీలక్ష్మి, పూర్ణకుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నిరసన కొనసాగించారు. చెడు వినవద్దు, చెడు కనవద్దు, చూడు మాట్లాడకు.. అనే సంకేతాలతో కొందరు చెవులు మూసుకోగా మరికొందరు కళ్లు, నోళ్లు మూసుకుని శిబిరంలో కూర్చున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిరసన తెలిపారు. యూనియన్ మండల అధ్యక్షులు పి.రజిని మాట్లాడారు. పద్మ, మంజుల, సీతారాఘవ, నందిని, సామ్రాజ్యం అనురాధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం తుళ్లూరులో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సోమవారం ఆటా - పాటలతో నిరసన తెలిపారు. స్థానిక బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె శిబిరం ముందు కొద్దిసేపు కబడ్డీ ఆడారు. పాటలతో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎలుగెత్తి చాటారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అయితే అందుకు భిన్నంగా ప్రత్యామ్నాయ మార్గాలంటూ బెదిరింపు ధోరణి అవలంభించడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు స్వర్ణలత, కరిమూన్, రజనీ, అన్నామణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో అంగన్వాడీల సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు నాయకులు వై.గాంధీ రాంమోహన రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు మద్దతు తెలిపారు. యూనియన్ మండల అధక్షులు వెంకటలక్ష్మీ, సుబ్బాయమ్మ, నాయకులు సరళ, జ్యోతి, కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు, కాకుమాను మండల కేంద్రాల్లో అంగన్వాడీల సమ్మె శిబిరాలు కొనసాగుతున్నాయి. ఆటపాటలతో తమ నిరసనలు తెలిపారు.


తాడికొండ


తుళ్లూరు


కొల్లిపర



మంగళగిరి


కాకుమాను



మార్కెట్ యార్డు పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు పాలకవర్గం పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వు జారీ చేశారు. దీనితో జూన్ 2024 వరకు ఇదే పాలకవర్గం కొనసాగనుండి. 2022 జూన్‌లో షేక్ బాజీ చైర్మన్‌గా మరో 18 మంది సభ్యులతో పాలవర్గం నియమితమైంది. 2023 జూన్‌తో ఏడాది ముగిసిన అనంతరం ప్రభుత్వం 2023 జులైలో ఆరు నెలలు పదవీ కాలాన్ని పొడిగించగా తాజాగా మరోసారి పొడిగించారు. దీంతో ఈ పాలకవర్గం రెండేళ్ల పాటు కొనసాగినట్లు అవుతుంది.


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు

విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నూతన సంవత్సర ఆరంభంలో పేద విద్యార్థులకు పుస్తకాలతో పాటు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల తెనాలి తహాశీల్దార్ కె.రవిబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సబ్ కలెక్టర్ ద్వారా దుప్పట్లు, పుస్తకాల పంపిణీ చేపట్టామన్నారు. 2024 సంవత్సర ప్రారంభంలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు, సబ్బులు, దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సబ్‌కలెక్టర్‌ను తెనాలి డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని సమకూర్చిన ఎమ్మెల్యే ఆర్‌కె

ప్రజాశక్తి - మంగళగిరి

గర్భిణీ మహిళలు డెలివరీ సమయంలో ఇబ్బందులు పడకుండా మెరుగైన వైద్యం అందించే నిమిత్తం తరలించేందుకు ఎమ్మెల్యే ఆర్కే సుమారు రూ.18 లక్షల విలువైన డాక్టర్ వైఎస్ఆర్ తల్లీబిడ్డల ఎక్స్‌పెస్ వాహనాన్ని నగరపాలక సంస్థకు అందజేశారు. ఈ మేరకు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్కే అభిమానులు కమిషనర్ నిర్మల్ కుమార్‌కు తాళాలను, వాహనానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈదులమూడి డేవిడ్ రాజు, బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి, ఆకురాతి రాజేష్, సంకె సునీత, మల్లవరపు సుధారాణి పాల్గొన్నారు.





బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పశువుల ఆరోగ్య సంరక్షణ దష్ట్యా పశు పోషకులు గాలి కుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గాలికుంటు వ్యాధి టీకాల బ్రోచర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాలికుంటు టీకాల కార్యక్రమం, జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖా సంచాలకులు గాలి కుంటు టీకాల కార్యక్రమాన్ని లక్ష్యం మేరకు టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా పర్యవేక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గాలి కుంటు టీకాల నిర్వహణకు సంబంధించి జిల్లా పర్యవేక్షణ కేంద్రానికి చైర్మన్ తాను, జిల్లా పశుసంవర్ధక శాఖా సంచాలకులు కన్వీనర్‌గా, నరసరావుపేట నియోజకవర్గ పశు సంవర్ధక శాఖా ఉప సంచాలకులు, సహాయ సంచాలకుల సభ్యులుగా వ్యవహరిస్తామన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్,అసిస్టెంట్ డైరెక్టర్స్,పారా వెటర్నరీ సిబ్బంది, సచివాలయ పశు సంవర్ధక సహాయకులు సలహాలు సూచనలు చేశారు.



సత్తెనపల్లి బస్టాండ్ లోకి బయటకు వచ్చే మార్గం ద్వారా లోపలికి వెళుతున్న ఆర్టీసీ బస్సు

బస్టాండ్‌లోకి రాకపోకల మార్గం మార్పు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి బస్టాండ్‌లో బస్సుల రాకపోకల ప్రవేశ మార్గాలను ఆర్టీసీ అధికారులు. మార్చారు . గత 40 సంత్సరాలనుండి బస్టాండ్ లో ఉన్న ప్రవేశ మార్గాలను ఆర్టీసీ అధికారులు మార్చారు. బస్టాండ్ లోకి బస్సులు వెళ్ళే ప్రవేశ మార్గాన్ని బయటకు వెళ్ళే విధంగా, బస్సులు బయటకు వెళ్ళే మార్గాన్ని లోనికి వెళ్ళే విధంగా. మార్చారు. ఆర్టీసీ బస్సులు లోనికి , బయటకు వెళ్ళే మార్గాలను మార్చటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం నుండి ఆర్టీసీ అధికారులు బయటకు, లోనికి వెళ్ళే మార్గాలను మార్చారు. ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్ కుమార్ ను వివరణ కోరగా ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాల మేరకు బస్టాండ్ లోకి వెళ్ళే బస్సు ల రాకపోకల మార్గాలను మార్చినట్లు చెప్పారు.

కాంగ్రెస్ బలోపేతమవుతుంది

ఎఐసిసి కార్యదర్శి ఉష

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎఐసిసి కార్యదర్శి ఉష కేకును కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ బలోపేమవుతుందన్నారు.







జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే తదితరులు,ఐజికి శుభాకాంక్షలు తెలుపుతున్న పల్నాడు ఎస్పీ, వినుకొండలోని గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్‌లో వేడుకలు..

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు రేంజ్ ఐజిపి జి. పాలరాజును సోమవారం ఐజి కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలోడిఎస్పీ కెవి మహేష్ ఆధ్వర్యంలో నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ ప్రజలు సోమవారం తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాత్రి 12 గంటల నుండే గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాప్రతి నిధులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు 60 అడుగుల రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు.అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా జివి మాట్లాడారు. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, నాయకులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిని పలువురు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేడుకలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.



టిడిపి జిల్లా కార్యాలయంలో..

ప్రజాశక్తి-చిలకలూరిపేట


కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కి రాష్ట్ర నాయకులు సోమేపల్లి వెంకట సుబ్బయ్యకు, నియోజకవర్గ ప్రజలకు వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ తరపున ప్రతిపాటి పుల్లారావు తన నివాసంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో కూడా నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో, సత్తెనపల్లిలోని రఘురాం నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కన్నాకు పుష్ప గుచ్ఛాలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నాదెండ్లలో..



మాచర్లలో..

సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వెంకట అప్పారావుకు జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు, కార్యకర్తలు, వీరమహిళలు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు,7 వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక గీతాంజలి రెసిడెన్షియల్ క్యాంపస్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి గీతాంజలి విద్యా సంస్థల డైరెక్టర్ ఎండ్లూరి శేషగిరి రావు మాట్లాడారు. అనంతరం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు. వేడుకలలో ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి, వైఎల్ కిషోర్ పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో..

మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు కొత్తపేటలోని తన కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం నరసరావుపేటలోని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు కాసు కృష్ణారెడ్డిని కలసి సత్కరించారు.

ఓం శాంతి ఆశ్రమంలో నిర్వహించిన వేడుకలకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. టీచర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఆర్టీసీ కార్మికులు, ఆర్ఎంపీ డాక్టర్లు, టైలర్స్ అసోసియేషన్, బేల్దారు యూనియన్, ఆటో యూనియన్, ఆటోమొబైల్స్ యూనియన్లతోపాటు పట్టణంలోని అన్ని వ్యాపార సంఘాలు డాల్ మిల్లర్స్ అసోసియేషన్, ప్రైవేటు టీచర్ల సంఘం అన్ని రంగాల వ్యాపారులు, కార్మికులు, సామాన్య ప్రజలందరూ శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వినుకొండలోని స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడుకి ప్రజలు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల తో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నూతన సంవత్సర వేడుకలను విజయపురిసౌత్ లోని సాగరమాత ఆలయం లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని కనపర్రు పంచాయతి సచివాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు సర్పంచ్ పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి నుండి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.




పొన్నూరు శిబిరంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, తెనాలిలో సాష్టాంగా నమస్కారం చేస్తున్న కార్మికులు

సమ్మెను విస్మరిస్తే ప్రజారోగ్యాన్ని వదిలేసినట్టే

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాల్సిన ప్రభుత్వం ఆ పని మానేసి చోద్యం చూస్తోందని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు విమర్శించారు. మున్సిపల్ కార్మికులు సమ్మె వారం రోజులకు చేరగా స్థానిక ఎన్జీ రంగా విగ్రహం వద్ద సమ్మె శిబిరాన్ని ఉమామహేశ్వరరావు సోమవారం సందర్శించి మాట్లాడారు. పొన్నూరులో పారిశుధ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్లు, ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులంతా ఐక్యంగా ఉంటూ సమ్మెను మరింద ఉధృతం చేయాలన్నారు. సమ్మె నివారణకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో వార్డుల్లో చెత్త పేరుకు పోయి దుర్గంధం వస్తోందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. మున్సిపల్ సమస్యలను విస్మరించడం ద్వారా ప్రభుత్వం ప్రజారోగ్యాన్నీ గాలికొదిలేసిందని విమర్శించారు. కార్మికులకు కేవలం రూ.12 వేలతో సరిపెడుతున్నారని, వారికి కనీస వేతనం రూ.26 వేలతోపాటు పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.రమేష్‌బాబు, యూనియన్ నాయకులు మంగమ్మ, భూషమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఏడవ రోజు మంగళగిరిలో మున్సిపల్ కార్మికులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం మీదగా, మెయిన్ బజార్, మిద్ది సెంటర్ మీదగా గౌతమ్ బుద్ధ రోడ్, పాత బస్టాండ్ సెంటర్, కార్పొరేషన్ కార్యాలయం సమ్మె శిబిరం వరకు జరిగింది. సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ సీఎం మొండి వైఖరి వీడి కార్మికుల సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులకు రూ.21 వేలివ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.శివనాగేశ్వరావు, ఇ.పూర్ణ, కె.ఆంజనేయులు, జి.నాంచారమ్మ, పి.మేరీ, డి.శివశంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలోని ఎర్రబాలెంలో పచ్చ గడ్డి తింటూ మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తూ కేవలం రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని, మురికిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు హెల్త్ రిస్క్ ఆలివేన్స్ కూడా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టి.బాబు, ఒ.రామారావు, టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎన్.దివ్య, ఎం.పార్వతి, మేరీ, పరిశుద్ధ, సుజాత, అంకమ్మరావు పాల్గొన్నారు.



మంగళగిరిలో కార్మికుల ప్రదర్శన



మంగళగిరి మండలం కాంగ్రెస్‌లో మద్దతు తెలుపుతున్న జనసేన నాయకులు



తాడేపల్లిలో నాయకులతో చర్చిస్తున్న ఎమ్‌టిఎంసి కమిషనర్

దీక్షలకు జనసేన మద్దతు

మండలంలోని కాజాలో పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరుకోగా దీక్షలకు జనసేన నేతలు మద్దతు తెలిపారు. పరిస్థితి కార్మికులు అక్కడే వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. రాత్రిపూట చలిలో సైతం తమ రిలే దీక్షలను కొనసాగిస్తున్నారు. దీక్షల టెంట్‌లోనే నిద్రిస్తూ తమ కుటుంబ సభ్యులతో కలిసి దీక్షలో పాల్గొంటున్నారు. మద్దతు తెలిపిన వారిలో జనసేన నాయకులు కె.శంకర్, ఎ.రత్తయ్య నాయుడు, నాగభూషణం, బాజి ఉన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కోటేశ్వరి, మాధవరెడ్డి, సత్యమారెడ్డి, రామయ్య, డి.శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, బుజ్జి, వెంకట్, క్రాంతి, రమణ, పార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. కొత్త సంవత్సరం రోజు కూడా తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాల కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెల్లవారుజామున లేచి పట్టణమంతా శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులు ఎంత ఇచ్చినా తక్కువేనని గతంలో సిఎం అన్న మాటలను గుర్తు చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మె వల్ల పట్టణాలు మురికికూపాలుగా మారితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె కరుణాకరరావు, డి.విజయబాబు, మరియదాసు, సుశీలరావు, వెంగమ్మ, నాగమణి, ఈశ్వరమ్మ, శశికళ, కొండయ్య పాల్గొన్నారు.

సిఐటియు నాయకులతో చర్చలు

ఎంటిఎంసి కమిషనర్ నిర్మల్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో సోమవారం చర్చలు జరిపారు. పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయని, సమ్మెపై పునరాలోచించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సమ్మె కొనసాగుతుందని సిఐటియు నాయకులు దుర్గారావు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రజాశక్తి - తెనాలి

సమ్మె శిబిరంలో కార్మికులు సాష్టాంగ నమస్కారంతో నిరసనలు వ్యక్తం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి కె.బాబు ప్రసాద్ మాట్లాడారు. పండుగ రోజైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. బుద్దిస్ట్ సెంటర్ రాష్ట్ర నాయకులు వై.అశోక్ మాట్లాడుతూ కార్మికులు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి శ్రమించారని వారి కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ కార్మికులు సమ్మెకు దిగి వారం గడిచినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. పైగా కార్మికులను రెచ్చగొట్టే దోరణితో ప్రత్యామ్నాయ కార్మికుల ద్వారా పనులు చేయించాలని ప్రయత్నించటం సరికాదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు రావూరి శివకృష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఎం.పద్మ, ఆర్.వెంకటేశ్వర్లు, వి.నారాయణ, నాగర్జున, మరియమ్మ, జయలక్ష్మి, దుర్గాప్రసాద్, ఎం.సుజాత, మాధవి పాల్గొన్నారు.

ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు..

ప్రజాశక్తి-గుంటూరు : స్థానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి ప్రాంగణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ గానీ, యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ ద్వారా ఉచితంగా ప్రింటి తీసి ఇస్తామని పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అందుబాటులో ఉంటామని, కావున పెన్షనర్స్ వచ్చేటప్పుడు ఆధార్‌కార్డు, ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని, ఇతర సమాచారం కోసం 94920 79160, 98851 32656 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.



సిఎంకు గుంటూరు కలెక్టర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి లోని సిఎం నివాసంలో జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



సిఎంకు నగర కమిషనర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం సిఎం జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసి, శుభాకాంక్షలు చెప్పారు.

అర్బన్ పిహెచ్‌సీల్లో పోస్టులకు మెరిట్ జాబితా విడుదల

ప్రజాశక్తి-గుంటూరు : అర్బన్ పిహెచ్‌సిలలో కాంట్రాక్ట్, ఒప్పంద ప్రాతిపదికన ఫార్మసిస్ట్ గ్రేడ్–2, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్–2, డేటా ఎంట్రీ ఆపరేటర్, లాస్ట్‌గ్రేడ్ సర్వీసు పోస్టుల భర్తీకి సంబంధించి తుది మెరిట్ జాబితా http//guntur.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. క్లరికల్/ టైపోగ్రఫీ తప్పులు ఏమైనా ఉంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జనవరి 3వ తేదీ, సాయంత్రం 5 గంటల్లోగా లిఖితపూర్వకంగా తెలియజేయాలని పేర్కొన్నారు.

ఎపిఎన్‌జిఒ కేలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కేలండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి సతీష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరెడ్డి, మహిళా విభాగం చైర్మన్ ఎం.రాధారాణి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. తొలుత అసోసియేషన్ రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





విగ్రహం వద్ద వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తదితరులు

వర్సిటీలో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. వర్సిటీ పాలన భవనం రవీంద్రనాథ్ ఠాగూర్ పేరుతో కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఆ భవనానికి ఎదురుగా స్క్రాప్‌తో తయారు చేసిన ఠాగూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా విగ్రహాన్ని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆసియాలో తొలి నోబెల్ బహుమతి పొందిన వ్యక్తిగా రవీంద్ర నాథ్ ఠాగూర్ నిలుస్తారని ఈ సందర్భంగా అన్నారు. ఆయనలోని కృషి, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ప్రమీల రాణి, ప్రొఫెసర్ సిద్దయ్య, ఈ.శ్రీనివాసరెడ్డి, అధ్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, డాక్టర్ కె.అబ్రహం లింకన్, విగ్రహం రూపకర్త శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి, ఇంజినీర్ కుమార్ రాజా, డిఈఈ కె.సుబ్బారావు, దినసరి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.రాము పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న గుంటూరు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజుకుమారి, ఇతర అధికారులు

కలెక్టర్ స్పందనకు 65 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

తమ సమస్యల పరిష్కారానికి స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను గుణాత్మకంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, డీఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రరావు, ఆర్డీఓ పి.శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 65 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, మెప్మా, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకటనారాయణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

హామీలనే అమలు చేయాలంటున్నాం

- సమ్మె విచ్ఛిన్నం కోసం ప్రభుత్వం చేస్తున్న కుట్రల్ని ఐక్యంగా తిప్పికొట్టాలి
- ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు - సమస్యలు పరిష్కరించాలని సిఎంకు ఉత్తరాలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ సమ్మె కొనసాగుతుందని ఏపి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఉద్యోగుల 13వ రోజు సమ్మెలో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరాన్ని నాగేశ్వరరావు సోమవారం సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో సమ్మె ఉధృత రూపం దాలుస్తుందని హెచ్చరించారు. నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాల్సిన ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందన్నారు. మంత్రుల కమిటీతో చర్చలకు పిలిచి అసలు సమస్యలను పక్కదారి పట్టించి, సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం పథకం రూపొందిస్తోందన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని రకాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లన్నీ న్యాయమైనవని, గతంలో ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి వీటి పట్ల సానుకూలత తెలిపినవేనని అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసూ, సమస్యలు పరిష్కరించాలని పోస్టు కార్డులు పంపించారు. కార్యక్రమంలో జెఎసి జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, మహిళా కార్యదర్శి రాధా, కిరణ్ కుమార్, శివ పార్వతి, జాఫర్, దుర్గా, శ్రీదేవి, చంద్ర, మాధురి, భాగ్యరాజు, మజీద్, సుభాని పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సమ్మె శిబిరం కొనసాగింది. ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాసి స్థానిక తపాల కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తపాలా డబ్బాలో ఉత్తరాలు పోస్ట్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన యుటిఎఫ్ నకరికల్లు మండల కోశాధికారి పచ్చవ బాలాజీ మాట్లాడుతూ విద్యా సంబంధిత పథకాల అమలులో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర కీలకమని, ఒక్కో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలకు నిరంతరం వెళ్లి విద్యా శాఖకు ప్రభుత్వ పరంగా అందుతున్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, పుస్తకాలు, జెవికె కిట్లను, ట్యాబ్లు పంపిణీ ఇతర పథకాలను విద్యార్థులకు చేరువ చేయడంలో సమగ్ర శిక్ష ఉద్యోగులే కీలకంగా పని చేస్తున్నారని చెప్పారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ ఉన్నత చదువులు చదివిన వారేనని, ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తే ఏనాటికైనా ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేస్తారని కనీస వేతనాలు ఇస్తారనే ఆశతో పని చేస్తున్నారని అన్నారు. అరకొర వేతనాలతో పని చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. అనంతరం సమ్మె శిబిరంలో ప్రజాశక్తి నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. నాయకులు బి.సాంబశివరావు, పి.రామకృష్ణ, శ్రీకాంత్, మస్తాన్, లాజర్, వెంకటేశ్వర్లు, శేషలత, మమత, నాగలక్ష్మి, మంజు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



గుంటూరు సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఎవి నాగేశ్వరరావు



నరసరావుపేటలో తపాలా డబ్బాలో ఉత్తరాలు వేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

శ్రమను గుర్తించకుండా రోడ్డుకు లాగారు



15 ఏళ్లకు పైగా పని చేస్తున్న ఇప్పటికీ సరైన వేతనాల్లేవు. పాదయాత్ర సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు మమ్మల్ని మోసం చేసి రోడ్డు మీదకు లాగారు. మాకు ఇచ్చిన వక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేదు. ఉద్యోగాలకు భద్రత లేదు.

ఆదిలక్ష్మి, కెజిబివి, నరసరావుపేట



విద్యా సంబంధిత పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. పాఠశాలలో చేర్పించేందుకు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. మా సేవలకు ఎటువంటి గుర్తింపూ లేకపోవడం బాధగా ఉంది.

సుశీల,కెజిబివి రాజుపాలెం.



పలు సంస్థల్లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో..

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలతో పాటు మహోత్సవ్-2కే24లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో పాటు విన్నర్‌కు రూ.50 వేలు, రన్నర్‌కు రూ.30 వేలు, మూడో స్థానంకు రూ.20 వేలు, నాలుగో స్థానంకు రూ.10వేలు నగదు బహుమతులను అందజేస్తామని వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ చెప్పారు.



జైన్ స్కూల్లో..

స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ ఎం.డి.మున్ను కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ ప్రసంగించారు.

కెఎల్‌పి స్కూల్లో..

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా, ప్రిన్సిపాల్ వై.రధిని చౌదరి, పాఠశాల ఏఓ కె.వెంకట్రావు ప్రసంగించారు.



తులసి గ్రూప్ ఆధ్వర్యంలో..

స్థానిక అరండల్‌పేటలోని యోగిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తులసి గ్రూప్స్ చైర్మన్ తులసి రామచంద్రప్రభు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిడుగు సుబ్బారావు ఆధ్వర్యంలో కర్రసాము చేసిన విద్యార్థులను ప్రభు అభినందించారు. నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, వాసు, దాసరి రవి, కె.వెంకేటశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

